క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ఓట్లు అభ్యర్థిస్తున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గంటౌన్: నియోజకవర్గం అభివృద్ధి కోసం జగనన్న ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని మెట్టు సతీమణి యశోదమ్మ ఓటర్లను కోరారు. శనివారం పట్టణంలోని 23వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు ఇన్‌చార్జ్ వంశీ, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు యశోదమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రఘురాం, మేకల శ్రీనివాసులు, రఫీక్, బంగి రమేష్ పాల్గొన్నారు.

పల్లెల్లో విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

కుందుర్పి: మండలంలోని మలయనూరు, తూముకుంట గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా శనివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచు ఓబన్న, మాజీ సర్పంచు సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ వీరన్న, సీనియర్ నాయకులు గోవిందు, పెద్దిరాజు, రాయన్న, మల్లేసి, తిమ్మారెడ్డి, రామాంజి, గంగాధర్, తిమ్మరాజు, రాజకుమార్, తిప్పేస్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

అంజన్నకు అభిషేకం



ప్రత్యేక అలంకరణలో అంజన్న

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి



ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న కృష్ణ

కంబదూరు: మండలంలోని కదిరిదేవరపల్లి, ములకనూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోదరుడు తలారి కృష్ణ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశాడు. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వైఎస్సార్‌సీపీ బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, సర్పంచ్ గంగాధర్, నాయకులు తిమ్మరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, ధనశేఖర్‌రెడ్డి, చిన్న చిత్తప్ప, కిష్ట, సాయినాథ్‌రెడ్డి, మారెన్న, మూర్తి, డీలర్ శివన్న, నరసింహులు పాల్గొన్నారు.

మసీదుల్లో సమ్మర్ క్యాంపులు

రాయదుర్గంటౌన్: స్థానిక మసీదుల్లో ఇస్లామిక్ సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. నైతిక విలువలు, ఖురాన్, హదీసుల చిన్నపాటి సూక్తులు, తల్లిదండ్రులను పెద్దలను ఎలా గౌరవించాలో క్యాంపుల్లో నేర్పిస్తున్నట్లు ముఫ్తీ నూరు మహమ్మద్ తెలిపారు. మక్తబ్ ఏ దీనియాత్ రాయదుర్గం ఉల్మ ఆధ్వర్యంలో పట్టణంలోని మక్కా మసీదు, జామియా చౌక్ మసీదు, టిప్పు మసీదుల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6 నుంచి 10 ఏళ్ల వయస్సు ఉన్న చిన్నారులకు గంటపాటు బోధన ఉంటుందన్నారు.

బీఎస్పీ ప్రచార రథం ఢీకొని చిన్నారులకు గాయాలు



ప్రమాదంలో గాయపడ్డ జుబేర్, జైద్

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బీటీపీ రోడ్డు అండర్ బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం బీఎస్పీ ప్రచార రథం ఢీకొని ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. మొలకాల్మూరు రోడ్డు మసీదు వద్ద నివాసం ఉంటున్న మేస్త్రీ రహంతుల్లా కుమారులు జుబేర్, జైద్ ప్రమాదంలో గాయపడ్డారు. రాయదుర్గం ఏరియా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బళ్లారి విమ్స్‌కు తరలించారు. జుబేర్, జైద్ ఆడుకునేందుకు వెళ్లి రోడ్డును దాటుతున్న సమయంలో అటు వైపు వస్తున్న బీఎస్పీ ప్రచార రథం ఢీకొన్నట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందజేశారు.



జగనన్న చెప్పారంటే.. చేస్తారంతే!

- మేనిఫెస్టోలో మహిళలు, రైతులు, విద్య, వైద్యానికి పెద్దపీట
- సీఎం వైఎస్ జగన్ చేయగలిగినవే చెప్పాడు
- మేనిఫెస్టోపై ప్రజల్లో సర్వత్రా హర్షం

రాయదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటేనే ప్రజలకు నమ్మకం, విశ్వాసం.. ఆయన ఏదైనా చెప్పాడంటే ఎంత కష్టమైనా చేస్తాడంతే.. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నవరత్న పథకాలు అమలులోకి తెచ్చారు. కేవలం 2 పేజీలతో తయారు చేసిన మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించారు. దాంట్లో చెప్పినవి, చెప్పనవి తప్పకుండా 99 శాతం అమలు చేసి మళ్లీ ఎన్నికలకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో 2024 మేనిఫెస్టోకు రూపకల్పన చేసి శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో విడుదల చేశారు. ఇందులో మహిళలు, రైతులు, విద్య, వైద్యం, చేనేత, తోడు, పెన్షన్ సహా మరిన్ని పథకాలతో విడతలవారీగా లబ్ధి చేకూర్చడంతోపాటు పేదల తలరాత మార్చే నవరత్న పథకాలు కొనసాగించనున్నారు. మేనిఫెస్టోపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

మహిళల పక్షపాతి జగన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి. అక్క,చెల్లెమ్మలు బాగుంటేనే రాష్ట్రం అన్ని విధాల బాగుపడుతుందనే నమ్మకం. సంక్షేమం నుంచి రాజ్యాధికారం వరకు మహిళలకు పెద్దపీట వేశారు. ఆర్థిక జీవన ప్రమాణాల మెరుగునకు అమల్లోకి తీసుకొచ్చిన వైఎస్సార్ చేయూత పథకానికి మరింత మెరుగులు దిద్దారు. ఇదివరకు అందిస్తున్న రూ.75 వేలు నుంచి రూ.1.50 లక్షలకు పెంచారు. మహిళలంతా రుణపడి ఉంటాం.

– ఉషారాణి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్‌పర్సన్, రాయదుర్గం

అమ్మఒడి మొత్తం పెంపు



మాలాంటి పేదలకు అమ్మఒడి పథకం ఎంతో ఉపయోగం. ఈ పథకం ద్వారా ఏటా రూ.15 వేలు ఇప్పటి వరకు అందుకున్నాం. ఈ మొత్తాన్ని పిల్లల అవసరాలకు వినియోగించాం. దీన్ని రూ.17 వేలకు పెంచడం సంతోషానిచ్చింది. జగనన్న చేస్తున్న మేలు ఈ జన్మలో మరచిపోలేం.

– ధనలక్ష్మి, కలుగోడు, గుమ్మఘట్ట మండలం

మాలాంటి అభాగ్యులకు అండ



ప్రతి నెలా వేతనంతో సమానంగా రూ. 3 వేల పింఛన్ ఒకటో తేదీనే ఇంటి వద్దకే అందిస్తూ ఆదుకుంటున్నాడు. దానికి అదనంగా మరో రూ.500 పెంచుతానని మేనిఫెస్టోలో ప్రకటించడం సంతోషాన్నిచ్చింది. జగన్ చెప్పేదంతా నిజం. చంద్రబాబు ఇంతకన్నా ఎక్కువ నిస్తామన్నా మాకు అక్కరలేదు.

– గోరంట్ల రామదాసు, రాయదుర్గం పట్టణం

పెట్టుబడి సాయం పెరిగింది



అన్నదాతల సంక్షేమానికి జగనన్న ఎంతో కృషి చేస్తున్నారు. పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసా మొత్తాన్ని రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచేలా మేనిఫెస్టోలో పొందుపరిచారు. జగన్న చెప్పాడంటే తప్పక చేస్తాడు. రైతులంతో సంతోషిస్తున్నారు.

– ఓబన్న, రైతు, రంగవేడు, గుమఘట్ట మండలం

చేనేతలకు చేయూత



చేనేతలకు సీఎం జగన్ చేయూతనిచ్చారు. పట్టణంలో వేల కుటుంబాలు చేనేత వృత్తిపైనే జీవనం సాగిస్తున్నారు. వారిలోని అర్హులందరికీ ఈ పథకం ద్వారా ఇప్పటికే మేలు చేకూర్చాం. ఇప్పటి దాకా ఒక్కో కుటుంబానికి రూ.1,20,000 అందుకునేవారు. దాన్ని రెట్టింపు చేస్తూ రూ.2.40 లక్షలకు పెంచుతూ మేనిఫెస్టోను విడుదల చేశారు. దీంతో సీఎం జగన్ కు చేనేతలంతా రుణపడి ఉంటారు.

– పొరాళ్ల శిల్ప, మున్సిపల్ చైర్‌పర్సన్, రాయదుర్గం

వాహనమిత్రతో లబ్ధి



వాహనమిత్ర పథకం ద్వారా ఏటా రూ.10 వేలు చొప్పున రూ.50 వేలు లబ్ధి పొందేవాళ్లం. దాన్ని రెట్టింపు చేస్తూ మేనిఫెస్టోలో రూ.లక్షకు పెంచడం సంతోషానిచ్చింది. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం. అలాగే లారీ, టిప్పర్ నడిపే డ్రైవర్లకు సైతం ఈ పథకాన్ని వర్తింపజేశారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు ప్రకటించడం రెట్టింపు సంతోషంగా ఉంది.

– షబ్బీర్, రాయదుర్గం

బెంగళూరులో ప్రచారం



బెంగళూరులో ప్రచారం చేస్తున్న దృశ్యం

కంబదూరు: మండలంలోని గుద్దెళ్ల గ్రామానికి చెందిన ఆరో వార్డు మెంబర్ రమేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం బెంగళూరుకు వెళ్లి ప్రచారం చేశారు. గ్రామం నుంచి అక్కడికి వలస వెళ్లిన వారిని కలిసి వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య,శంకరనారాయణను గెలిపించాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శెట్టూరు: ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు రంగయ్య, శంకరనారాయణను గెలిపించాలని నాయకులు ప్రచారం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, నాయకులు రామకృష్ణ, హరినాథ రెడ్డి, తిప్పేస్వామి, ఎమ్మెఎస్ రాయుడు, రామాంజినేయులు, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, ఆదిశేషు, రంఘనాథ శెట్టి, వీరభద్రప్ప, రఘు, గురు పాల్గొన్నారు.

వినూత్న ప్రచారం

కుందుర్పి: ఎనుములదొడ్డికి చెందిన బాబు అనే వైఎస్సార్ సీపీ కార్యకర్త తన ద్విచక్ర వాహనాన్ని ఎన్నికల ప్రచార బైక్‌గా మార్చాడు. రూ.35వేలు వెచ్చించి పోస్టర్లను అంటించి, మైక్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, రంగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని, మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నాడు.

జగనన్న పాలనలో పల్లెలు ప్రగతి బాట



43ఉడేగోళంలో గజమాలతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



బ్రహ్మసముద్రం గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తున్న దృశ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

కణేకల్లు: జగనన్న పాలనలోనే ప్రతి పల్లె ప్రగతి బాటలో నడుస్తోందని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కణేకల్లు మండలంలోని 43 ఉడేగోళం, బ్రహ్మసముద్రం, బెణికల్లు, ఎస్ఆర్ఎస్ క్యాంపు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఊళ్లో గజమాలలతో అభ్యర్థులను సన్మానించారు. ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు సీఎంగా ఉన్న చంద్రబాబు రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాడని, ఇప్పుడు ఎన్నికలొచ్చాయని అలవిగాని హామీలు ఇస్తున్నాడన్నారు.

పేదలకు ప్రయోజనకరంగా మేనిఫెస్టో ..

పేద, నిరుపేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. నవరత్నాలతోపాటు కొత్త పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. వైఎస్సార్ చేయూత పథకాన్ని రూ.1.50 లక్షలకు పెంచి అక్కచెల్లెమ్మల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు చెప్పారు. రైతు భరోసా రూ.16 వేలతో రైతులపై ఉన్న ప్రేమను చాటుకున్నారన్నారు. అమ్మఒడి రూ.17 వేలను పెంచి పేద పిల్లల విద్యను మరింత ప్రోత్సహించేదిశగా అడుగులు ముందుకేశారన్నారు. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం పథకాలను పెంచి పేదలకు సీఎం జగన్ అండగా నిలవనున్నారన్నారు. సీఎం జగన్ చేసేవే చెప్పారని, చెప్పినవన్నీ తప్పకుండా అమలు చేస్తారన్నారు.

దుర్గం కోటపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం..

రాయదుర్గం కోటపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామని మెట్టు అన్నారు. నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసుల నామినేషనకు స్థానికులెవరూ రాలేదని, అంతా అనంతపురం నుంచి వ్యాపారులు వచ్చారన్నారు. ఎడారి నివారణ పథకం ద్వారా ఇసుక దిబ్బలను తొలగిస్తానని, నీరు–చెట్టు పథకాలతో చెట్లను పెంచుతానని చెప్పిన కాలవ శ్రీనివాసులు..ఆ పథకాల పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, బ్రహ్మసముద్రం సర్పంచు కురుబ వన్నప్ప, మాజీ సర్పంచు కురుబ లోకేష్‌గౌడ్, 43 ఉడేగోళం వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ వేమన, బెణికల్లు సర్పంచు జేజేటీ నగేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్‌రెడ్డి, కురుబ హనుమంతరెడ్డి, మల్లికార్జునగౌడ్, కురుబ తేజ, కిశోర్, వెంకటేశ్‌రెడ్డి, మాబ్బాషా, వీరేషాచారి, ఉడేగోళం గోపాల్, ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు ఆలూరు చిక్కణ్ణ, టీ.కేశవరెడ్డి, కోళకుర్తి జయరామిరెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేతలు ఉమా, తిప్పేస్వామి



వైఎస్సార్‌సీపీలో చేరిన ముత్యాలమ్మ తదితరులతో ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం: మాజీ మంత్రి రఘువీరారెడ్డి ముఖ్య అనుచరుడు, సీనియర్ నాయకులు యర్రంపల్లి కృష్ణమూర్తి కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారంమండలంలోని యర్రంపల్లి గ్రామంలో కృష్ణమూర్తితో పాటు కంబదూరు మండలం గొల్లపల్లి సర్పంచు రామాంజనేయులు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కృష్ణమూర్తితో పాటు గ్రామానికి చెందిన కృష్ణయాదవ్, గోవిందప్ప యాదవ్, వెంకటేశులు, సన్నతిమ్మన్న, మారుతి, రవి, మణికంఠ, రామాంజనేయులుతో పాటు సుమారు 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత ఉమా మహేశ్వర నాయుడు, జెడ్పీటీసీ బొమ్మన్న, పార్టీ అధికార ప్రతినిధి నారాయణపురం వెంకటేశులు, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, చాపిరి సహకార సంఘం అధ్యక్షుడు వెంకటేశులు, సీనియర్ నాయకులు హనుమంతరాయుడు, బ్రహ్మయ్య, స్థానిక నాయకులు మాజీ సర్పంచు రాము, జయరాములు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కంబదూరు: మండలంలోని కొత్తపల్లికి చెందిన టీడీపీ మాజీ వార్డు మెంబర్ ముత్యాలమ్మ కుటుంబం ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. శనివారం వైఎస్సార్‌సీపీ నేత ఉమా మహేశ్వరనాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. వీరికి ఉమా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు తలారి సత్తి, కుర్లపల్లి మంజునాథ్‌చౌదరి, బసప్ప, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఉమా

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టకు చెందిన ఆరు కుటుంబాలు, కుందుర్పి మండలం తెనగల్లుకు చెందిన నాలుగు కుటుంబాలు, కంబదూరు మండలానికి చెందిన ఒక కుటుంబం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వరనాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో నాయకులు దొడగట్ట నారాయణ, బసవరాజు, సూరి, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ అధ్యక్షతన శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో మూడు నెలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై సభ దృష్టికి తెచ్చారు. ఎంఈఓ కృష్ణానాయక్ మాట్లాడుతూ మండలంలో పదో తరగతి ఫలితాల్లో మండలంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించారని, రానున్న విద్యా సంవత్సరంలో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ నందకిశోర్ , వైస్ ఎంపీపీలు సునందమ్మ, వెంకటేశ్‌నాయక్, ఎంపీటీసీలు తిప్పేస్వామి, నాగలక్ష్మి, సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైరు అపహరణ

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ఇట్లంపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ వైర్లు ఎత్తుకెళ్లారని బాధిత రైతు జనార్దన్ తెలిపాడు. రెండు విద్యుత్ స్తంభాలకు లాగిన విద్యుత్ వైర్లు, 14 పైపులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపాడు.



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పొంక, గరుడాపురం, యర్రంపల్లి, కుర్లపల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. కేవలం అధికారం కోసం అలవిగాని హామీలు ఇవ్వడం, వాటిని నెరవేర్చకపోవడం టీడీపీ అధినేత చంద్రబాబు నైజమన్నారు. వచ్చే మే 13న జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి, జెడ్పీటీసీ బొమ్మన్న, వైస్ ఎంపీపీ హనుమంతప్ప, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు నారాయణపురం వెంకటేశులు, గోళ్ల సూరి, కృష్ణమూర్తి, వెంకటేశులు, జరాం చౌదరి, కిరీటి, దొడగట్ట బసవరాజు, సత్తి, బిక్కి హరి, నాగరాజు, సూరి, రాజు, నాయకులు పాల్గొన్నారు.

నేడు తలారి రంగయ్య రోడ్ షో

శెట్టూరు: మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య రోడ్ షో ఆదివారం ఉంటుందని పార్టీ మండల కన్వీనర్ శివన్న యాదవ్ ప్రకటనలో తెలిపారు. రామ్‌నగర్, పెరగుపాళ్యం, వడ్డిపాళ్యం, పర్లచేడు, బుడ్డయ్య దొడ్డి, గంటయ్యదొడ్డి, కాటప్పగారి తోట, విద్యానగర్, ములకలేడు, గోవింద్‌నగర్, రంగయ్యపాళ్యం, అంబేడ్కర్ నగర్, తిప్పనపల్లి, ఓబుళాపురం, చిన్నబలపంపల్లి, పెద్దబలపంపల్లి, అయ్యగార్లపల్లి గ్రామాలలో రోడ్ షో ఉంటుందన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

గ్రామాల్లో మెట్టు విశ్వనాథరెడ్డి ప్రచారం



గొడిశెలపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

రాయదుర్గం(డి హీరేహాళ్): డీ హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి, కుడ్లూరులో యువ నేత మెట్టు విశ్వనాథరెడ్డి శనివారం ఇంటింటా ప్రచారం చేశాడు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్, ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా మెట్టు గెలిస్తేనే ఈ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతుందన్నారు. అన్ని వర్గాల వారుఆలోచించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రానాథ్‌రెడ్డి, బండి వెంకటరెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, భీమరెడ్డి, పోతుల గోపాల్, హనుమంతరెడ్డి, రామాంజనేయులు, వైస్ సర్పంచ్ బోయ నారాయణ, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, కుడ్లూరు నడపన్న, బోయ రాఘవేంద్ర, ఎం తిప్పేస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తాం



వైఎస్సార్‌సీపీ నాయకులతో మాట్లాడుతున్న బోయ తిప్పేస్వామి

బ్రహ్మసముద్రం : వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రచారం చేస్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి అన్నారు. శనివారం మండలంలోని భైరసముద్రం , బ్రహ్మసముద్రం పాలవెంకటాపురం , ఎర్ర కొండాపురం గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పనిచేసి, జగనన్నను మరోమారు సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభావతి, చంద్రశేఖర్ రెడ్డి, రామాంజినేయులు, బసవరాజు, ప్రసాద్‌రెడ్డి, అశోక్ రెడ్డి, గంగాధరప్ప, సునందమ్మ, వెంకటేష్ నాయక్, గోపాల్ రెడ్డి, నజీర్, ఎర్రిస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, జిన్నా మల్లికార్జున, లక్ష్మన్న , తిరుపాల్‌రెడ్డి, దేవపుత్ర , వరలక్ష్మి, నాగలక్ష్మి, తిప్పేస్వామి పాల్గొన్నారు.